# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

మంగళవారం | 24 ఫిబ్రవరి, 2026 | పేజీలు : 08


## అవినీతి అక్రమాలు లేకుండా అభివృద్ధి సంక్షేమ పథకాలు



మెయిన్‌లో

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు

### కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుండి మొత్తం 44 దరఖాస్తులు స్వీకరించి తక్షణ చర్యలకు సంబంధించిన అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. ఆయా దరఖాస్తులను వెంటనే పరిశీలించి పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులు జాప్యం చేయక తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణిలో వచ్చిన అన్ని దరఖాస్తులు వచ్చే ప్రజావాణి నాటికి పూర్తిగా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజలు సుదూర ప్రాంతాల నుంచి కార్యాలయానికి వచ్చి దరఖాస్తులు ఇస్తున్నారని, అందువల్ల అధికారులు మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలని తెలిపారు. దరఖాస్తుల పరిష్కారంలో పర్యవేక్షణ లోపిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ హరికృష్ణ, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీఎం కప్ ముగింపు కార్యక్రమం

### ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే నాయిని

### విజేతలకు బహుమతుల ప్రదానం

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్:** జిల్లాస్థాయి చీఫ్ మినిస్టర్స్ కప్ ముగింపు కార్యక్రమం హనుమకొండలోని జేఎన్ఎస్ స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. గత నాలుగు రోజులుగా ఉత్సాహభరితంగా సాగిన ఈ క్రీడా పోటీలకు ముగింపు పలుకుతూ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడం లక్ష్యంగా సీఎం కప్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, జట్టు భావన పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి పాల్గొన్న క్రీడాకారులను ఎమ్మెల్యే అభినందించి, భవిష్యత్తులో జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అజీజ్ ఖాన్, డీవైఎస్ఓ అశోక్, నాయకులు లక్ష్మణ్, సారంగపాణి ఇతర అధికారులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, క్రీడాకారులు పాల్గొన్నారు.




# పెద్దమొత్తంలో మెడిసిన్ కాల్చివేత



### జయపురం చుట్టుపక్కల జోరుగా మెడికల్ దందా..నడుస్తోందా?

### అమాయక ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం

**ప్రజాపక్షం/నర్సింహులపేట:** నర్సింహులపేట మండలంలోని అక్కిరాల డబుల్ బెడ్రూం పక్కన గల డంపింగ్ యార్డులో పెద్దమొత్తంలో కాల్చిన మెడిసిన్ బూడిద కనిపించింది. ఈ మెడిసన్ కాల్చడం వల్ల పెద్దమొత్తంలో పొగ, దుర్వసన రావడంతో డబుల్ బెడ్రూం కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అసలు మెడిసిన్ ఎక్కడ నుండి వచ్చింది? చుట్టుపక్కల గ్రామాల్లో ఏమైనా మెడికల్ దందా నడుస్తుందా..? కాలం చెల్లిన మెడిసిన్‌ను అమాయక ప్రజలకు అంటగడుతూ వారి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారా అనే అనుమానాలు రేకేత్తున్నాయి. అయితే జయపురం గ్రామం చుట్టు తండా లు ఎక్కువగా ఉన్నయని, తండా వాసుల అమామకాన్ని ఆసరాగా తీసుకుని ప్రైవే టు మెడికల్ దందాలు జరుగుతున్నాయని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. డంపింగ్ యార్డులో కాలిన మెడిసన్‌పై సంబంధిత వైద్య సిబ్బందిని వివరణ కోరగా రోగులకు సక్రమంగా మందులు సరఫరా చేస్తున్నామని, డంపింగ్‌యార్డులో కాలిన మందులు తమవి కావని తేల్చిచెప్పారు. సంబంధిత అధికారులు రంగప్రవేవం చేసి మెడికల్ దందా చేసేవారి పనిపట్టాలని గ్రామాస్తులు కోరుతున్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

**ప్రజాపక్షం/జనగామ:** ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జనగామ జిల్లా అదనపు కలెక్టర్ బెన్‌షామోల్ అధికారులను అదేశించారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా సోమవారం కలెక్టరేట్‌లో స్టేషన్‌ఘనపూర్ ఆర్‌డిఓ వెంకన్నతో కలిసి అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్ ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకిరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందజేసిన ధరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. స్వీకరించిన ధరఖాస్తులపై సంబంధిత శాఖలకు అందజేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించడమే ప్రజావాణి ముఖ్య ఉద్దేశ్యమన్నారు. అలాగే జిల్లాలో నిర్వహిస్తున్న గ్రీవెన్స్‌లో వచ్చిన ధరఖాస్తులను క్షుణంగా పరిశీలించి అవసరమైతే క్షేత్ర స్థాయిలో పర్యటించి త్వరిగతగతిన పరిష్కరించి పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్‌లోని ఆర్జీలపై జాప్యం లేకుండా ప్రత్యేక దృష్టి సారించి తక్షణమే పరిష్కంచాలని అధికారులను ఆదేశించారు.

ఇప్పటి వరకు స్వీకరించిన ధరఖాస్తులలో పెండింగ్‌లో ఉంటే వాటిని సత్వరమే పరిష్కరించాలన్నారు. ప్రజావాణిలో వివిధ అంశాలపై 78 ధరఖాస్తులు రాగా ఆయా శాఖలకు అందజేశారు. జిల్లా కార్యక్రమంలో జిల్లా పరిపాలన అధికారి సిహెచ్ శ్రీకాంత్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## వృత్తి విద్యా కోర్సులతోనే విద్యార్థులకు ఉపాధి అవకాశాలు

**ప్రజాపక్షం/మహబూబాబాద్:** వృత్తి విద్యా కోర్సులతోనే విద్యార్థులకు ఉపాధి అవకాశాపొదవచ్చని, ప్రతీ విద్యార్థి భావ వ్యక్తీకరణ నైపుణ్యాలు పెంపొందించు కోవాలని, మహబాద్ డీఎస్పీ యన్ తిరుపతి రావు అన్నారు. శ్రీచైతన్య వొకేషన్ కాలేజీ విద్యార్థుల వీడ్కోలు సమావేశం కళాశాల ప్రిన్సిపల్ పుల్లారావు అధ్యక్షతన జరగగా ముఖ్య అతిథిగా పాల్గొన్న డీఎస్పీ యన్ తిరుమలరావు మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకుని దాన్ని సాధించదానికి పట్టుదలతో కృషి చేయాలని సూచించారు. మహబాద్ డి ఐ ఓ మదార్ గౌడ్ మాట్లాడుతూ నేటి కాలంలో వృత్తి విద్య కోర్సులతోనే విద్యార్థులకు మంచి భవితవ్యం ఉంటుందని, పరీక్షలంటే భయాందోళనలకు గురికావలసిన అవసరం లేదని విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివితే పరీక్షలను అవలీలుగా ఎదుర్కోవచ్చని అన్నారు. ఈ సమావేశంలో ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి, కళాశాల చైర్మన్ చల్లగాలి మోసెస్, వసంత,డి పాపారావు, ఇమ్మడి సుధాకర్, శ్రీనివాస్ రెడ్డి, తిరుమలేస్, ప్రసాద్ , రాజు, కళావతి, రమ్య,తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత హ్యాండ్ హెల్డ్ ఎక్స్‌రే శిబిరం

**ప్రజాపక్షం/కమలాపూర్:** స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అత్యాధునిక హ్యాండ్ హెల్డ్ ఎక్స్‌రే యంత్రం ద్వారా సోమవారం ఉచిత ఊపిరితిత్తుల తనిఖీ శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వైద్యాధికారి డాక్టర్ నాగరాజు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. శిబిరం ప్రారంభమైన మొదటి రోజు సుమారు 72 మందికి ఊపిరితిత్తుల పరీక్షలు నిర్వహించి తక్షణమే ఫలితాలను వెల్లడించారు. ఈ హ్యాండ్ హెల్డ్ ఎక్స్ రే యంత్రం కృత్రిమ మేధ (ఏఐ) ఆధారంగా పనిచేస్తుందని, దీనివల్ల నిమిషాల వ్యవధిలోనే వ్యాధిని అత్యంత ఖచ్చితత్వంతో గుర్తించే అవకాశం ఉంటుందని, రెండు వారాల కంటే ఎక్కువ కాలం దగ్గు, సాయంత్రం వేళల్లో జ్వరం, ఆకలి మందగించడం, బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉన్నవారితో పాటు వల్నరబుల్ గ్రూప్ ప్రజలకు ఈ పరీక్షలు నిర్వహించారు. వ్యాధి నిర్ధారణ అయిన వారికి ప్రభుత్వం తరపున ఉచితంగా మందులు పంపిణీ చేస్తామని డాక్టర్ నాగరాజు తెలిపారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని కాపాడుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రేడియోగ్రాఫర్లు భాస్కర్, మహేష్, టిబి నోడల్ పర్సన్ ప్రభాకర్, హెల్త్ సూపర్‌వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్‌సి ఎస్‌టి చైర్మన్‌ను కలిసిన డిబిఎఫ్ నేత..

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను రాష్ట్ర దళిత బహుజన ఫ్రంట్ అధ్యక్షులు రౌతు రమేష్ కుమార్ హనుమకొండలో మర్యాదపుపూర్వకంగా కలిశారు. హనుమకొండలో ఎన్పీడీసీఎల్ కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశానికి చైర్మన్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా వీరు ఇరువురు రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీలకు జరుగుతున్న అన్యాయాలపై అత్యాచారాలపై కమిషన్ స్పందించిన తీరును డిబిఫ్ నేత ప్రశంసించారు. అనేక ఏడ్లుగా దళితుల సమస్యలు ఎక్కడ వేసిన గోగాడి అక్కడే ఉన్నాయని వాటిని పరిష్కరించేందుకు చైర్మన్ చేసిన కృషిని అభినందించారు.అన్నగారిన వర్గాల కోసం అహర్నిశలు కృషి చేస్తున్న వెంకటయ్య కృషి మరువలేనిదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లం రాజకుమార్ బిగుళ్ల సురేష్ మాస్టర్ జి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి 16వ విడత సామాజిక తనిఖీలు

**ప్రజాపక్షం/రాయపర్తి:** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనులను మండలంలో 16వ విడత సామాజిక తనిఖీ బృందం నేటి నుండి మూడు దశలలో 13 టీములుగా ఏర్పడి తనిఖీలు నిర్వహిస్తాయని ఎంపిడిఓ కిషన్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో ఆయన మాట్లాడుతూ తేదీ 2024 ఏప్రిల్ ఒకటి నుండి 2025 మార్చి 31 వరకు మూడు కోట్ల 72 లక్షల రూపాయల కూలీల వేతనాలు, సామాగ్రి ఖర్చులు 26 లక్షల మొత్తం నాలుగు కోట్ల 42లక్షల ఏడు వేల రూపాయలతో చేపట్టిన పనులను పరిశీలించి తనిఖీ బృందం గ్రామాలను సందర్శించి సామాజిక తనిఖీ నిర్వహించడం జరుగుతుందని ఈ సామాజిక తనిఖీలను ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు విజయవంతం చేయాలని అన్నారు. మొదటి విడత గ్రామాలు తేదీ 24, 25, 26 కొండాపూర్, జింకురాం తండా, పెరికేడు, తిరుమలాయపల్లి, ఔసలకుంట తండా, బందనపల్లి, బురహాన్ పల్లి, జయరాం తండా, కొండూరు, కొత్తూరు, శివరాంపురం, కాట్రపల్లి, కొలనుపల్లి, రెండవ విడత గ్రామాలు తేదీ 27, 28, 01 దుబ్బ తండా, జగన్నాథపల్లి, ఉకల్లు, కిష్టాపురం, వాంకుడోత్ తండా, గణేష్ కుంట తండా, గన్నారం, మహబూబ్‌నగర్, రాగన్నగూడెం, పన్యా నాయక్ తండా, కేశవాపూర్, ఆరెగూడెం, జయరాం తండా, మూడవ విడత గ్రామాలు తేదీ మార్చి 2, 3, 4 బాలాజీ తండా, బాలు నాయక్ తండా, జయరాం తండా, ఎస్ రాయపర్తి, సన్నూరు, వెంకటేశ్వరపల్లి, పోతిరెడ్డిపల్లి, మైలారం, ఎర్రకుంట తండా, గట్టికల్లు, మురిపిరాల, పన్యానాయక్ తండా, పానిష్ తండాలలో జరుగుతాయని తెలిపారు. ఈ తనిఖీలను గ్రామాల సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు అందరూ సామాజిక తనిఖీకి సహకరించి విజయవంతం చేయాలని కోరారు.

## తల్లిదండ్రులను గౌరవిస్తేనే సమాజంలో తగిన గుర్తింపు



**ప్రజాపక్షం/తొర్రూరు :** ప్రతీ ఒక్కరూ తల్లిదండ్రులను గౌరవిస్తేనే సమాజంలో రాణిస్తారని లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ డాక్టర్ కుందూరు రాజేందర్‌రెడ్డి అన్నారు. పీఏసీఎస్ మాజీ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్ జన్మదినాన్ని పురస్కరించుకొని కాకిరాల అనసూర్యమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మండలంలోని సోమారం గ్రామంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పది మంది నిరుపేదలైన బేడ బుడగ జంగాలు ఉండేందుకు గృహ నిర్మాణానికి భూమి పూజ చేశారు. గ్రామస్తులకు వాటర్ క్యాన్‌లను పంపిణీ చేశారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వాటర్ బాటిల్లు, ప్లేట్లను పంపిణీ చేశారు. మధర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కాకిరాల హరిప్రసాద్ సహకారంతో మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల 300మంది విద్యార్థులకు పరీక్షా ప్యాడ్‌లు, పెన్నులు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ తమ తమ తల్లిదండ్రుల త్యాగాలను ఎప్పటికి గుర్తుంచుకోవాలన్నారు. కాకిరాల హరిప్రసాద్ తల్లి అనసూర్యమ్మ జ్ఞాపకార్థం చారిటబుల్ ట్రస్టు ఏర్పాటు చేసిన సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం ప్రశంసనీయమన్నారు. తల్లిదండ్రుల పట్ల గౌరవ మర్యాదలతో మెలగాలని, మరణానంతరం వారి త్యాగాలను విలువనిచ్చేలా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అనసూయమ్మ చారిటబుల్ ట్రస్టు కార్యక్రమాల నిర్వహణ నిమిత్తం తమ్మెర విశ్వేశ్వర్‌రావు, తమ్మెర లక్ష్మి నర్సింహారావు ఒకొక్కరూ రూ.25వేల విరాళం చొప్పున రూ.50వేలను అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొమరవెల్లి లింగమూర్తి, ట్రస్ట్ చైర్మన్ కాకిరాల అమృత్ కుమార్, కుటుంబ సభ్యులు కాకిరాల రామారావు, కాకిరాల నర్సింహారావు, లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ తమ్మెర లక్ష్మి నర్సింహారావు, మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ నిర్వాహకులు సిరికొండ విక్రమ్‌కుమార్, సభ్యులు సురేశ్, రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్స్, పెన్నుల పంపిణీ



**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా నెక్కొండ జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు వార్షిక పరీక్షలను దృష్టిలో ఉంచుకొని అవసరమైన ప్యాడ్స్, పెన్నులు తదితర పరీక్షా పరికరాలను నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, ప్రియదర్శిని యూత్ క్లబ్ కన్వీనర్ చల్లా రఘోత్తమ్‌రెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తు బంగారుమయంగా ఉండాలని ఆకాంక్షిస్తూ, స్వఖర్చులతో పేద విద్యార్థులకు పరీక్షా పరికరాలు అందించిన చల్లా రఘోత్తమరెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. విద్య ద్వారా మాత్రమే వ్యక్తిగత అభివృద్ధితో పాటు సమాజ అభ్యున్నతి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రియదర్శిని యూత్ క్లబ్ కన్వీనర్ చల్లా రఘోత్తమ్‌రెడ్డి మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులే రేపటి భవిష్యత్తు నిర్మాలతని, ఏకాగ్రత, కృషి, పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ప్రతి విద్యార్థి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, ఉపాధ్యాయులు ఐలయ్య, రిటైర్డ్ ఉద్యోగి మహమ్మద్ మదార్, మాజీ విద్యా కమిటీ చైర్మన్లు గరికపాటి కృష్ణారావు, కుడికాల కుమారస్వామి, వార్డు సభ్యులు ముద్రబోయిన శ్రీకాంత్, చల్లా కిషన్‌రెడ్డి, తాళ్లపెల్లి భాస్కర్, సారయ్య, పలుసం నర్సయ్య, మహమ్మద్ యాకూబ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి శ్రీనివాస్‌రెడ్డి నిత్యావసరాలు అందజేత




**ప్రజాపక్షం/రాయపర్తి:** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని సన్నూరు గ్రామానికి చెందిన చిన్నపాక సాయిలు, చిన్నపాక బిక్షం, తాండాల హనుమంత్, కత్తి సత్తెమ్మ, సూర సాయమ్మ ఇటీవల అనారోగ్యాలతో మరణించగా సోమవారం బాధిత కుటుంబాలను ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి ఒక్కొక్క కుటుంబాన్ని 50 కెజిల బియ్యం నిత్యావసర వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి జినుగు అనిమి రెడ్డి, రాష్ట ఎస్టి యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్‌గౌడ్, మండల పార్టీ నాయకులు లేతాకుల రంగారెడ్డి, గజవెల్లి ప్రసాద్, కోలా సంపత్; సర్పంచ్ చిన్నపాక రజిత రాంబాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు పోతుల కొమురుమల్లు, ఉప సర్పంచ్ చీకటి కర్ణాకర్, పయ్యాల కొమురుమల్లు, వేణు, సామ్రాట్, వెంకటలక్ష్మి, చిన్నపాక శ్రీనివాస్, రాపాక మురళి, తాళ్లపల్లి భరత్, సందీప్, సుధీర్, పోలేపల్లి ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** ఆర్యవైశ ఉన్నత పాఠశాల 1996....97 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం వైభవంగా జరిగింది. ఈ సమ్మేళనాన్ని పూర్వ విద్యార్థులు వినూత్నంగా నిర్వహించడం గమనార్హం. ఈ కార్యక్రమంలో గురువులకు పాద పూజ చేసి వారి గురుభక్తిని విద్యార్థులు చాటుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వివిల్ నరసింహచార్యులు మాట్లాడుతూ 30 సంవత్సరాల క్రితం పదవ తరగతి చదివిన విద్యార్థులు పాఠశాలను, ఉపాధ్యాయులను గుర్తించుకొని అందరూ కలిసి వచ్చి గురుభక్తిని చాటుకున్నారు. అంతేకాకుండా గురువులకు పాద పూజ చేసి మేము ఎప్పటికి మరిచిపోని జ్ఞాపకాన్ని, పూర్వ విద్యార్థులు అందరూ వివిధ రంగాలలో స్థిరపడినా అందరూ వీలు చూసుకొని వచ్చి ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించడం మా అందరికి ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేష్, రామ్మోహన్, రామలింగం, విమలాదేవి, పూర్ణిమ, బాలరాజు, సెక్రటరీ రాజేశ్వరరావు, విద్యార్థులు శరత్, శ్రీకర్, సదానందం, రాఘవ, డాక్టర్ రాధ, రమాదేవి, రాధిక, శ్రీదేవి, అశోక్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సంగమేశ్వరస్వామి హుండీ ఆదాయం రూ.43,709

**ప్రజాపక్షం /సంగెం:** స్థానిక శ్రీ సంగమేశ్వర దేవాలయంలో ఇటీవల వైభవంగా జరిగిన మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు సంబంధించిన హుండీల లెక్కింపు కార్యక్రమాన్ని నేడు పారదర్శకంగా నిర్వహించారు. భక్తులు స్వామివారికి భక్తిశ్రద్ధలతో సమర్పించిన కానుకలను లెక్కించగా.. మొత్తం రూ. 43,709 ల ఆదాయం సమకూరినట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు వెల్లడించారు. ఈ కానుకల లెక్కింపు కార్యక్రమంలో సంగమేశ్వర దేవాలయ కమిటీ చైర్మన్ మునుకుంట్ల కోటేశ్వర్, గౌరవాధ్యక్షులు పేర్ల లలిత రమేష్, ఉపసర్పంచ్ ఆగపాటి రాజు, మాజీ సర్పంచ్ గుండెటి ఎల్లయ్య, గుండెటి బాబు, కమిటీ మాజీ అధ్యక్షులు కందకట్ల నరహరి, ఉపాధ్యక్షులు మునుకుంట్ల చందు, మెట్టుపల్లి శేఖర్, రాజశేఖర్, నూర శ్రీను, కోశాధికారి మునుకుంట్ల మోహన్, నాళం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. వీరితో పాటు ఆలయ పూజారి నాగార్జున శర్మ, వార్డు మెంబర్ గొల్ల సందీప్, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులతో పాటు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సేవలు అందించారు.

## ప్రాణాపాయ స్థితిలో చింతలపల్లి యువకుడు.. ఆదుకోవాలని దాతలకు వినతి

**ప్రజాపక్షం/సంగెం:** మండలంలో చింతలపల్లి రోడ్డు ప్రమాదానికి గురై చావుబతుకుల మధ్య పోరాడుతున్న ఓ పేద యువకుడికి ఆర్థిక సాయం అందించి ప్రాణాలు నిలపాలని ఆ కుటుంబ సభ్యులు దాతలను వేడుకుంటున్నారు. చింతలపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ యాకూబ్ పాషా కుమారుడు సద్దాం (మహమ్మద్ మేరా కాశీం మనవడు) స్థానికంగా ఉన్న కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్‌లో పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఈ నెల 13న టెక్స్ టైల్ పార్క్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో సద్దాం ద్విచక్రవాహనం పైనుంచి కిందపడటంతో తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో అతడి రెండు కాళ్లు విరిగిపోవడంతో పాటు, తలకు బలమైన గాయమైంది. కుటుంబ సభ్యులు వెంటనే అతడిని వరంగల్‌లోని గార్డియన్ ఆస్పత్రికి తరలించారు. తలకు తీవ్ర గాయం కావడంతో వైద్యులు బ్రెయిన్ ఆపరేషన్ చేయాలి అంటున్నారు . ప్రస్తుతం సద్దాం కోమా నుంచి నెమ్మదిగా కోలుకుంటున్నప్పటికీ పరిస్థితి విషమంగానే ఉందని, వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందిస్తున్నారు.

**ఆర్థిక సాయం కోసం ఎదురుచూపులు**

రోజుకు వేలాది రూపాయలు ఖర్చయ్యే వెంటిలేటర్ సదుపాయాన్ని భరించే స్థోమత ఆ నిరుపేద తల్లిదండ్రులకు లేదు. చేతికొచ్చిన కొడుకు కళ్లెదుటే ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతుండటంతో వారు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. దాతలు, దయాహృదయులు స్పందించి తమ బిడ్డ వైద్యానికి ఆర్థిక సాయం అందించాలని కోరుతున్నారు. పవిత్ర రంజాన్ మాసంలో అందరూ తలో చేయి వేసి తమ బిడ్డను బతికించాలని వారు ప్రాధేయపడుతున్నారు.

**సాయం చేయాలనుకునే దాతలు సంప్రదించాల్సిన వివరాలు:**

**ఫోన్ పే / గూగుల్ పే నంబర్: 9848669328**





# మల్లూరు నరసింహుని ఆలయం అభివృద్ధికి తోడ్పండి

**ప్రజాపక్షం/మంగపేట :** తెలంగాణాలో యాదగిరి గుట్ట తర్వాత రెండవ యాదగిరి గుట్టగా ప్రసిద్ధి చెందిన మల్లూరు హేమచల గుట్ట శ్రీ లక్ష్మి నృసింహ స్వామి చెంచు లక్ష్మి ఆదిలక్ష్మి అమ్మవార్ల ఆలయానికి ప్రభుత్వం నుండి నిధులు ఇచ్చి అభివృద్ధి చేయండి అలాగే 2027 సంవత్సరం లో వచ్చే గోదావరి పుష్కరాలకు మల్లూరు గ్రామానికి పుష్కర ఘాట్ ఏర్పాటు చేసి అభివృద్ధి చెయ్యాలని తెలంగాణ పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దణసరి అనసూయ సీతక్కను హైదరాబాద్‌లో కలసి అశిర్వచనం చేసి వినతి పత్రం అందజేయగా మంత్రి సీతక్క సానుకూలంగా స్పందించారు.

దేవాదాయ శాఖ అధికార్లతో మాట్లాడి మంత్రి సీతక్క మల్లూరు గ్రామానికి నిధులు ఇచ్చి పుష్కర ఘాట్ వచ్చేటట్లు చేసి అభివృద్ధి కి పాటు పడతానని హామీ ఇచ్చారు అని ఆలయ ఈఓ మహేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ రెవెల్లి మహేష్, అర్చకులు ఈశ్వర్ చంద్ శర్మ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# టిజిపిఎస్‌సి ఒటిఆర్ అప్‌డేట్‌లో అవస్థలు

**ప్రజాపక్షం/తాడ్వాయిః** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలకు అప్లయి చేసుకోవాలంటే ఓటిఆర్ అప్‌డేట్ తప్పనిసరి అని నిబంధనలు తేవడంతో సర్టిఫికేట్స్ జారీ జాప్యం వలన అభ్యర్థులు తల పట్టుకుంటున్నారు. స్టడీ సర్టిఫికేట్స్, కులం సర్టిఫికేట్స్ క్రిమిలేయర్, నాన్ క్రిమిలేయర్ సర్టిఫికేట్స్ తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలని నిబంధనలు ఉండడంతో సర్టిఫికేట్స్ కోసం అభ్యర్థులు నానా తంటాలు పడుతున్నారు. ప్రయిమరీ ప్రయివేట్ పాఠశాలు కొన్ని మూసివేయడంతో స్టడీ సర్టిఫికెట్స్ కోసం ఎం చేయాలో అభ్యర్థులు అర్థం కాక ఇబ్బందులు పడుతున్నారు. గడువు దగ్గర పడడంతో సర్టిఫికేట్స్ అందక ఇబ్బందులు పడుతున్నారు. ఏజెన్సీ ఏరియాలో అయితే సరిగా నెట్‌వర్క్ లేక సర్వర్ పనిచేయక ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం ఆలోచన చేసి మరొకసారి గడువు తేదీని పెంచాలని అభ్యర్థులు వేడుకుంటున్నారు.

# పెండింగ్ డీఏ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

**ప్రజాపక్షం/గూడూరు:** తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యేనియన్ (టీఎస్పిపి ఎస్‌సియు) రాష్ట్ర శాఖ పిలుపులో బాగంగా గూడూరు మండలంలో ఉపాధ్యాయుల నిరసన గళం విప్పారు. సోమవారం అయోధ్యపురం గూడూరు బాలికల జడ్పీహెచ్ ఎస్ కాంప్లెక్స్ సమావేశాల్లో సిపిఎస్ ఉద్యోగులు మధ్యాహ్న భోజన సమయంలో నిరసన చేపట్టారు. ఈసందర్భంగా యూనియన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ రవిచంద్ర మాట్లాడుతూ సిపిఎస్ ఉద్యోగులకు రావాల్సిన డీఏ బకాయిలను ప్రభుత్వం వాయిదాల పద్దతిలో చెల్లించడం దురదృష్టకరమని మండిపడ్డారు. ప్రస్తుతం ఈవాయిదాల సంఖ్య 60కీ చేరడం వల్ల దాదాపు 1200 కోట్ల రూపాయల మేర బకాయిలు పేరుకుపోయాయని దీనివల్ల ఉపాద్యాయిలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రభుత్వం ప్రతినెలా విడుదల చేసే 700 కోట్ల నిధులలో ఈనెల తప్పననిసరిగా సీపీఎస్ బకాయిలకు కేటాయించాలని కోరారు.ఎన్నికల హామీ మేరకు తక్షణమే పాత పెన్షన్ విధానాన్ని (ఓపిఎస్) పునరుద్దరించాలని డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో ఎంఈఓ రవికుమార్ హెచ్ఎం అనిత మండల అధ్యక్షులు మల్లేశం ప్రధాన కార్యదర్శి మనోహర్ చంద్రమౌళి షాహిద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# మరింత శ్రమిస్తే జాతీయ స్థాయిలోను రాణించగలం




**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** మరింత శ్రమిస్తే జాతీయ స్థాయిలో కూడా పతకాలను సాధించగలమని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. సైబరాబాద్ కమిషనరేట్ వేదికగా జరిగిన రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడల్లో పతకాలను సాధించిన వరంగల్ కమిషనరేట్ పోలీస్ క్రీడాకారులకు అభినందన సభను సోమవారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఏర్పాటు చేసారు. వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ముఖ్య అతిధిగా పాల్గోన ఈ అభినందన కార్యక్రమములో పోలీస్ కమిషనర్ ముందుగా పతాకాలను సాధించిన క్రీడాకారులను వ్యక్తిగతంగా కలిసి అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా హకీ క్రీడాకారులు సంయుక్తంగా కలసి వరంగల్ పోలీస్ కమిషనర్‌కు హకీ జెర్సీని బహుకరించడంతో పాటు, ఈ రాష్ట్ర స్థాయిలో క్రీడల్లో టెబుల్ టెన్నిస్ క్రీడలో కాంస్య పతకాన్ని సాధించిన వరంగల్ పోలీస్ కమిషనర్‌కు ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్ చేతుల మీదుగా సీపీ పతకాన్ని అందజేసారు. అనంతరం పోలీస్ కమిషనర్ క్రీడాకారులను ఉద్యేశిస్తూ మాట్లాడుతూ ముందుగా పతకాలను గేలిచిన క్రీడాకారులతో పాటు, ఈ క్రీడల్లో పాల్గోన్న క్రీడాకారులకు సైతం అభినందనలు తెలియజేస్తూ, వరంగల్ కమిషనరేట్ పోలీస్ క్రీడాకారులు ఈ రాష్ట్రా స్థాయిలో క్రీడల్లో అద్భుత ప్రదర్శనతో గత ఏడాది కంటే ఎక్కువ సంఖ్యలో పతకాలను కైవసం చేసుకోవడం చాలా సంతోషాన్ని కలిగిస్తోందని. క్రీడల్లో రాణించే వారికి తప్పక సహకారం అందించడం జరుగుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు.ఈ కార్యక్రమములో డిసిపిలు దార కవిత, అంకిత్ కుమార్, ట్రైనీ ఐపిఎస్ మనిషా నేహ్రా, అదనపు డిసిపిలు సురేష్ కుమార్, రవి,శ్రీనివాస్, ఏసిపిలు నాగయ్య,సురేంద్ర,జితేందర్ రెడ్డి, మధుసూదన్, అంతయ్య, ఆర్.ఐలు స్పర్జన్ రాజ్, పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గోన్నారు.

# రెండు పంటలకు సాగునీరు అందిస్తా



**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** కుందారం గ్రామంలోని చెరువుకు 365 రోజులు నీరు నిల్వ ఉండేలా కాలువ తూమును ఏర్పాటు చేస్తానని, మాజీ డిప్యూటీ సీఎం, స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే, కడియం శ్రీహరి, గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ, స్మశాన వాటికకు, విద్యుత్ లైన్ దీపాలు ఏర్పాటు చేయిస్తానని, గ్రామంలోని అభివృద్ధి కార్యక్రమం పనులు మూడు నెలల్లో పూర్తిచేసే విధంగా చర్యలు చేపడతానని వారు తెలిపారు. గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిన ఇంటిని కుటుంబ సభ్యులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కుందారం గ్రామంలో, నూతనంగా నిర్మించిన బీరపాలయంలో నిర్వహించబడిన, బీరప్ప కామరాతి కళ్యాణ మహోత్సవానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుందారం గ్రామంలో కుందారం గ్రామంలో, గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, ఆయురారోగ్యాలతో, ఉండే విధంగా దేవుని ప్రార్థించారు. అభివృద్ధి కోసం నా వంతు సాయసాకారాలు అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో, సర్పంచ్ కూకట్ల రాజు, మాజీ జెడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి, జిల్లాబీసీ సెల్ అధ్యక్షులు, ప్రవీణ్, జనగామ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొల్లూరి శివకుమార్, ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయం



**ప్రజాపక్షం/ములుగుః** యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయమని గాంధీనగర్ సర్పంచ్ బానోతు నిర్మల వెంకన్న అన్నారు. సోమవారం ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం గాంధీనగర్ గ్రామంలో సర్పంచ్ నిర్మల వెంకన్న ఆధ్వర్యంలో స్వచ్ఛంద సంస్థ మేనేజర్ రాములు, గ్రామ ప్రజలతో కలిసి ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గాంధీనగర్ సర్పంచ్ బానోతు నిర్మల వెంకన్న మాట్లాడుతూ గాంధీనగర్ గ్రామంలో యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ స్వచ్ఛంద సంస్థ సేవలు ఎంతో ప్రశంసనీయమని గ్రామంలో పాఠశాలకు మరమ్మత్తులు, డెస్క్ బెంచీలు, కుర్చీలు ఛ్రీలు అందించడం జరిగిందని అదేవిధంగా గ్రామస్తులకు శుద్ధ జలాలను అందించానికి ప్రత్యేంకగా బోర్‌వెల్‌తో పాటు షెడ్ నిర్మాణం చేస్తున్నందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామస్తులకు త్వరలోనే వాటర్ ప్లాంట్ అందుబాటులోకి తీసుకొస్తామని స్పష్టం చేశారు. అనంతరం యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ స్వచ్ఛంద సంస్థ మేనేజర్ కందూరి రాములు మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి మా సంస్థ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని త్వరలోనే మరిన్ని సేవలతో గ్రామాభివృద్ధిలో పాలుపంచుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ వల్లపు మహేష్, గ్రామ కార్యదర్శి భారతి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు ప్రజలు పెద్దయెత్తున ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# 2 నెలల పసి పాప హత్యకు కారణమైనవారిని కఠినంగా శిక్షించాలి

**ప్రజాపక్షం/కన్నాయిగూడెం:** నాగర్‌కర్నూల్ జిల్లా పరిధిలో రజక వర్గానికి చెందిన పచ్చి బాలెంతను అనుచ్చితమైన విధంగా కొట్టి 2నెలల చిన్నారి ప్రాణాలను కూడా తీయడం ఇది అగ్రకుల దౌర్జన్యం హత్యకాండ అని ఏడిఎస్ఎస్ ములుగు జిల్లా కార్యదర్శి కోయల నర్సింహారావు అన్నారు. ఆయన మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో అగ్రకుల పెత్తందారుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతరలో వారి ఆర్థిక అరాచకత్వాన్ని అక్రమ వసూళ్లను ప్రశ్నించినందుకు చాకలి కుటుంబానికి చెందినవారని వారి పైన అన్యాయంగా అక్రమంగా మహిళలని చూడకుండా దౌర్జన్యంగా దాడి చేసి విచక్షణ రహితంగా కొట్టడం జరిగిందనికోయల నర్సింహారావు అన్నారు. ఈ క్రమంలోనే వారి కూతురు రెండు నెలల పసిపాపను కాలితో తనడం వల్లన చిన్న పాప ఆ సంఘటనలో మృతి చెందడం జరిగిందని వారు అన్నారు. ఈ విషయాన్ని అంతా గమనిస్తూ పోలీసులు ఏమి తెలియనట్టుగా విహరిస్తూ అగ్రకుల పెత్తందారులకు వత్తాసు పలుకుతూ నిర్లక్ష్యంగా పోలీసులు ఉన్నారు ఉంటున్నారు.గొడవను ఆపే ప్రయత్నం చేయలేదని కూడా అన్నారు. పోలీసులే ప్రేక్షక పాత్ర వహిస్తూ ఉండడం వల్లే ఒక చిన్నారి ప్రాణం పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు పేర్కొన్నారు.దానికి గల ప్రధాన కారణం దాడికి పాల్పడిన వారు అగ్రకులానికి చెందిన వారే కావడం గమనార్హం బాధితుల పక్షాన నిందితుల పైన కేసు నమోదు చేయకుండా నిర్లక్ష్యం గా వ్యవహరించడంని పోలీస్ వ్యవస్థకే మచ్చ తెచ్చేలా ఉందని ఏడిఎస్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కోయల నర్సింహారావు అన్నారు.రాష్ట్రంలో అన్ని ప్రజాస్వామ్య ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బాధితుల తరపున పెద్ద ఎత్తున పోరాటలకు సిద్ధం కావాలచ్చిన పరిస్థితితులు చేపట్టడం జరుగుతుందని ఏడిఎస్ఎస్ జిల్లా కార్యదర్శి కోయల నర్సింహారావు అన్నారు.

# బిజెపి నాయకుల అరెస్టు అమానుషం

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** రాష్ట్రంలో బీజేపి అగ్ర నాయకత్వాన్ని, ప్రజా ప్రతినిధులను అక్రమంగా అరెస్టు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ పాలనకు నిరదర్శనమని బీజేపి మండల అధ్యక్షుడు బంగారు మహేష్ మండిపడ్డారు. రాష్ట్రంలో పెరుగుతున్న అరాచకాలను అరికట్టాలని, నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ సోమవారం బచ్చన్నపేట తహశిల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. బాన్సువాడలో హిందూ మహిళపై జరిగిన అత్యాచార యత్నానికి నిరసనగా బంద్ చేపట్టిన హిందూ సంఘాల నాయకులను, బాధితులను పరామర్శించేందుకు వెళ్లిన బీజేపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అక్రమంగా నిర్బంధించడాన్ని బీజేపి, హిందూ సమాజం సహించబోదని హెచ్చరించారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు సోమిరెడ్డి, గణేష్, చంద్రమౌళి, సాయితేజ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయం: జంగిటి విద్యానాథ్

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతి వర్గానికి సంక్షేమం, అభివృద్ధిని అందించడమే లక్ష్యంగా పనిచేస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యానాథ్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ కేవలం అధికారం కోసం కాకుండా ప్రజల జీవిత ప్రమాణాలను మెరుగుపరుచడమే ఈ ప్రభుత్వ అసలు ఉద్దేశ్యమన్నారు. అన్ని వర్గాల ప్జలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం పలు విప్లవాత్మక పథకాలను అమలు చేస్తుందన్నారు. ఆయన వెంట పలువురు నాయకులున్నారు.

# డిఇ, ఎఇలపై చర్యలు తీసుకోవాలి: సర్పంచ్ చింత రవి

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** పంచాయితి రాజ్ శాఖ డీఈ, ఏఈలపై చర్యలు తీసుకోవాలని సర్పంచ్ చింత రవి కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జేసి పింకేష్ కుమార్‌కు వారి చాంబర్‌లో సర్పంచ్ చింత రవి మర్యాదపూర్వకంగా కలిసి డీఈ, ఏఈలపై ఫిర్యాదు చేయడం జరిగింది.

అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ దేవరుప్పుల మండలంలోని కామారెడ్డి గూడెం గ్రామ పంచాయితీకి సంబంధించిన ఎంఎన్ఆర్ఈజీఎస్ సంబంధించిన ఫార్మేషన్ మేటల్ రోడ్డులు, ఉపాధిహామీ పనులను సర్పంచ్ చేయించాల్సి ఉన్నప్పటికీ తనకు అధికారులు ఎలాంటి సమాచారం అందించకుండా డీఈ చారి, మండల ఏఈ మహేష్ వాళ్ల ఇష్టానుసారంగా ప్రైవేట్ వ్యక్తులతో వారి వ్యక్తిగత కమిషన్‌కు ఆశపడి పనులు చేయించారని తెలిపారు. వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలన్నారు.

# గ్రామ న్యాయవేదిక పనులను ప్రారంభించిన అన్నం బ్రహ్మారెడ్డి

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండలంలోని తమ్మడపల్లి జి గ్రామంలో గ్రామ న్యాయ వేధిక భవన నిర్మాణాన్ని గ్రామ అభివృద్ధి కమిటి చైర్మన్ అన్నం బ్రహ్మారెడ్డి, సర్పంచ్ స్వప్న రాణి కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ 45 రోజులలో భవనాన్ని పూర్తి చేయడం జరుగుతుందన్నారు. మహిళా సంఘం సభ్యులు ఈ భవనంలో వారికి సంబంధించిన మీటింగ్‌లు చర్చ, భవిష్యత్ కార్యచరణ వంటి సమావేశాలు నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంగరాజు, ఏపీఎం కుమారస్వామి, సీసీ నరసింగం, వార్డు మెంబర్లు, గ్రామ ఐక్య సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ పట్టా పొందిన రమ్య

**ప్రజాపక్షం/మల్హర్ :** మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన వార్డు సభ్యుడు కామ బాపు కూతురు కామ రమ్య ప్రతిష్టాత్మక ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పట్టా పొందారు. భౌతిక శాస్త్ర విభాగంలో గత ఆరేండ్లుగా ఇన్వెస్టిగేషన్ ఆన్ ద ఎఫక్ట్ ఆఫ్ ఆయానిక్ రెడీ అండ్ సైజ్ వేరియన్స్ పారామీటర్ ఆన్ మాగ్నెటిక్, ఎలక్ట్రిక్ అండ్ ధర్వవర్ బిహేవియర్ ఆఫ్ లాంథనమ్ స్ట్రాన్షియం మాంగనైట్స్ అనే అంశం పై పరిశోధన చేశారు. ఈ పరిశోధన తాలుకు థీసీస్ను అసోసియేట్ ప్రొఫసర్ డా వై కళ్యాణలక్ష్మి ఆధ్వర్యంలో సమర్పించారు. దీనికి గాను రమ్య డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. రమ్య ఎమ్ఎస్సీ ఫిజిక్స్ అనంతరం సీఎస్ఐఆర్ సెట్, టీజీ సెట్, గేట్లో ఉత్తీర్ణత సాధించి పీహెచ్‌ఎలో ప్రవేశం పొందారు. తాడిచర్ల వాసికి డాక్టరేట్ పట్టా రావడం పట్ల కుటుంబ సభ్యులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## ఆశకార్యకర్తల అక్రమ అరెస్ట్..

**ప్రజాపక్షం/నర్సింహులపేట:** రాష్ట్ర వ్యాప్త ధర్నాకు బయలుదేరిన ఆశ కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు. ఆశ కార్యకర్తల మండల అధ్యక్షురాలు గదధసిరి జ్యోతి తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం హైదరాబాద్‌లోని రాష్ట్రవ్యాప్త ధర్నాకు మండలంలోని 12మంది ఆశ కార్యకర్తలు బయలుదేరగా తొర్రురూ వద్ద అరెస్టు చేసి మండల కేంద్రలోని పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఆశలతో వెట్టిచాకిరీ చేయించుకుంటూ పనికి తగ్గ ప్రతిఫలం ఇవ్వడం లేదని, జీతాలు సకాలంలో ఇవ్వకుండా తమ జీవితాలతో చెలగాటం ఆడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలను తక్షణమే పరిష్కారించాలని అక్రమ అరెస్టులతో తమ ఉద్యమాన్ని ఆపలేరని తెలిపారు. అరెస్టు అయిన వారిలో శ్రీలత,వెంకటలక్ష్మి, గణిత, సునీత, సరస్వతి, నీలా, రజిత, రసూల్, ధనమ్మ, ఉమా, రమ ఉన్నారు.

## నిందితులను కఠినంగా శిక్షించాలి

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో రజక కులస్తులపైన దాడి చేసి, ఒక పాప మృతికి కారణమైన నిందితులను కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో మీడియా తో ఆయన మాట్లాడుతూ, నాగర్ కర్నూల్ జిల్లా, కుమ్మెర గ్రామంలో మూడు రోజుల కిందట ఈ నెల 18న శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్స వాల సందర్భంగా, రజక కుటుంబం, స్వామివారి దర్శనం కోసం టికెట్టు లేకుండా గుడిలోకి ప్రవేశించారని, గ్రామ సర్పంచ్, అగ్రకుల పెత్తందారులు, రజకులను దుర్భాషలాడుతూ, విచక్షణ రహితంగా దాడి చేసి, అసభ్య పదజాలం తో దూషించి, రెండు నెలలు నిండిన పసిపాపన్ని నిర్దాక్షణంగా, కిరాతకంగా తన్ని, పాపని చంపడం దురహంకార చర్య అని, ఇంత దారుణానికి ఒడికట్టిన అగ్రకుల పెత్తందారులకు అధికారులు, పోలీస్ లు సహకరిస్తూ, కొమ్ము కాస్తున్నారని, రాష్టంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి దళితులు, బలహీన వర్గాల పైన నిత్యం దాడులు జరుగుతున్నాయని, ఈ ప్రభుత్వంలో బలహీన వర్గాలకు రక్షణ కరువైందని, ఇకనైనా ప్రభుత్వం స్పందించి నిందితులపైన కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రేణుకుంట్ల మహేష్ మాదిగ, జిల్లా కార్యదర్శి బచ్చల చిరంజీవి మాదిగ, నియోజకవర్గ ఇంచార్జి శిలపాక హరీష్ మాదిగ,మాలహర్ మండల అధ్యక్షులు మంత్రి రాజబాబు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం

**ప్రజాపక్షం/టేకుమట్లః** రోడ్డు ప్రమాదాల నియంత్రణ,సురక్షిత ప్రయాణం,వాహనదారుల ప్రాణాల రక్షణను ప్రధానలక్ష్యంగా తీసుకుని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అరైవ్అలైవ్ కార్యక్రమం చేపట్టిందని ఎస్ఐ దాసరి సుధాకర్ పేర్కొన్నారు.భూపాలపల్లి జిల్లా ఎస్పీ అదేశాల మేరకు టేరకు ఎస్ఐ ఆధ్వర్యంలో పరిధిలోని పెట్రోల్ బంక్‌లలో అరైవ్ అలైవ్ విస్తృత స్థాయిలో కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పెట్రోల్ బంక్‌ల్లో బంక్ యజమానులతో పాటు టూ విల్లర్ బైక్ ప్రయానికులకు రోడ్డు భద్రత నియామాల గూర్చి వివరించారు. టూ విల్లర్ బైక్ పై పెట్రోల్ కు వస్తే హెల్మెట్ ఉంటేనే పెట్రోల్ పోయాలని, కారు తదితర వాహనాలపై వచ్చిన వ్యక్తులకు సీట్ బెల్ట్ దరిస్తేనే డిజీల్,పెట్రోల్ పోయాలని పెట్రోల్ యజామానులకు సూచించారుఈ కార్యక్రమంలో పోలిస్‌సిబ్బంది ,వాహనదారులు పాల్గోన్నారు.

## టిజి ఎడ్ సెట్ – 2026 షెడ్యూల్ విడుదల



**ప్రజాపక్షం/హనుమకొండ :** తెలంగాణా రాష్ట్రవ్యాప్తంగా 2026 విద్యా సంవత్సరానికి బీఈడీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించబడనున్న టీజీ ఎడ్ సెట్–2026 పూర్తి షెడ్యూల్‌ను కాకతీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో విడుదల చేశారు. టీజీ ఎడ్ సెట్–2026 చైర్మన్, కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి సోమవారం విశ్వవిద్యాలయం కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ సెమినార్ హాల్‌లో నిర్వహించిన పత్రికా విలేఖరుల సమావేశంలో షెడ్యూల్‌ను అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 20వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేసినట్లు తెలిపారు. ఫిబ్రవరి 23వ తేదీ నుండి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఓసీ, బీసీ అభ్యర్థులు రూ. 750 పరీక్షా ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ,పూహెచ్ అభ్యర్థులు రూ. 550 చెల్లించి దరఖాస్తు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తుల సమర్పణకు ఏప్రిల్ 15వ తేదీ చివరి గడువుగా నిర్ణయించారు. రూ. 250 అపరాధ రుసుముతో ఏప్రిల్ 22 వరకు, మరోసారి రూ. 250 అపరాధ రుసుముతో ఏప్రిల్ 27 వరకు, రూ. 1000 అపరాధ రుసుముతో ఏప్రిల్ 30 వరకు దరఖాస్తులు స్వీకరించబడతాయని,మే 2వ తేదీ నుండి దరఖాస్తుల్లో మార్పులు, చేర్పులు చేసుకునే అవకాశం ఉంటుందని, మే 4వ తేదీన పరీక్షా కేంద్రాల కేటాయింపు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ ఆచార్య బి. వెంకట్రామరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, ఎడ్యుకేషన్ డీన్ ఆచార్య ఎన్. రామనాథ కిషన్, ఎడ్యుకేషన్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ నల్లాని శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీజీ ఎడ్ సెట్–2026 అధికారిక వెబ్‌సైట్‌ను కూడా ఆవిష్కరించారు.

## డీల్లీకి మూటలు పంపేందుకే సిఎం దేవాదుల పర్యటన



**ప్రజాపక్షం/హనుమకొండ :** ప్రాజెక్టు వ్యయం పెంచి కాంట్రాక్టర్లను మభ్యపెట్టి రూ.1000 కోట్ల నిధులను ఢిల్లీకి పంపేందుకే సీఎం రేవంత్ రెడ్డి దేవాదుల ప్రాజెక్టును సందర్శించారని తెలంగాణ మాజీ డిప్యూటీ సీఎం తాటికొండ రాజయ్య ఆరోపించారు. సోమవారం బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్య వినయ్ భాస్కర్ తో కలిసి తాటికొండ రాజయ్య మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి మాటలు జోకర్ మాటలా ఉన్నాయని అన్నారు. హరీష్ రావు వచ్చిన 24 గంటలు దాటక ముందే భయపడి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులతో కలిసి వచ్చి వరంగల్ పర్యటన చేశారని అన్నారు. ఎమ్మెల్యే, మంత్రులు, ముఖ్యమంత్రి మాటలకు పొంతన లేకుండా ఎవరిష్టం వచ్చినట్టు వారు మాట్లాడుతున్నారని అన్నారు.ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్ మాట్లాడుతూ..గతంలో ఉత్తమ్ కుమార్ రెడ్డి మిగతా మంత్రులతో కలిసి వచ్చి దేవాదుల పర్యటించి గాలి మాటలు చెప్పి గాలిలో పోయారని ఎద్దేవా చేశారు. ఈ ప్రాంత ప్రజల మీద ఎలాంటి ప్రేమ లేని రేవంత్ రెడ్డి కేవలం ప్రాజెక్టు అంచనాలు పెంచి ఆ నిధులను ఢిల్లీకి పంపేందుకు మాత్రమే పర్యటించారని అన్నారు. ఈ కార్యక్రమంలో కూడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, కార్పొరేటర్ సోదా కిరణ్, కార్పొరేషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకన్న, మాజీ కార్పొరేటర్లు జోరిక రమేష్, బీఆర్ఎస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ కోఆర్డినేటర్ పులి రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్త్యాలపల్లిలో ఉచిత వైద్య శిబిరం..

**నడికూడ/ప్రజాపక్షం:** హనుమకొండ జిల్లా నడికూడ మండలం ముస్త్యాలపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ మేకమల్ల వెంకటేష్ ఆధ్వర్యంలో అజర హాస్పిటల్ సౌజన్యంతో గ్రామ ప్రజలకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన ఆరోగ్య శిబిరంలో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనగా జనరల్ మెడిసిన్, కార్డియాలజీ,బీపీ,షుగర్ వంటి పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వెంకటేష్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు.గ్రామ ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించిన అజర హాస్పిటల్ యాజమాన్యం,డాక్టర్ల ను ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటేష్ అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేకమల్ల వెంకటేష్,పంచాయతీ కార్యదర్శి దొంతుల కరుణా దేవి, వార్డు సభ్యులు,కారోబార్,గ్రామపంచాయతీ సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** ఎన్నికల ముందు గ్రామపంచాయతీ కార్మికులకు మల్టీ పర్పస్ విధానాన్ని రద్దుచేసి గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లిస్తామని ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని అందుకే ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు సుధాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ ఎన్ రవికి అందజేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ మల్టీ పర్పస్ విధానం తీసుకుని రావడం మూలంగా పాత కేటగిరీలను తొలగించి నైపుణ్యం లేని పనులు చేయాలని తీసుకొచ్చారని,దీని ద్వారా అనేకమంది కార్మికులు ప్రాణాలు కోల్పోతున్న వీరి కుటుంబాలను ఆదికాంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు ప్రతి నెల 5వ తారీఖు లోపు వేతనాలు గ్రీన్ ఛానల్ ద్వారా ఇవ్వాలని, రెండో పి ఆర్ సి పరిధిలోకి గ్రామపంచాయతీ కార్మికులను తీసుకువచ్చి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ఆయన కోరారు వీరందరికీ ప్రమాద బీమా, ఈఎస్ఐ, పీఎఫ్ ప్రభుత్వమే గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు టి ఉప్పలయ్య, సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బొట్ల చక్రపాణి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె రామన్న జిల్లా నాయకులు శనిగరపు పురుషోత్తం, బండ సాంబయ్య ,భోగం రమేష్ ,పాటు 80 మంది కార్మికుల పాల్గొన్నారు.

## అగ్రవర్ణ పెత్తందారుల దాష్టీకానికి పసిపాప బలి-కేవీపీఎస్

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** అగ్రవర్ణ పెత్తందారుల దాష్టికానికి పసిపాప బలి అయిందని, పసిపాపను హత్య చేసిన అగ్రకులాల పెత్తందారులను కఠినంగా శిక్షించాలని టీఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఏదునూరి మదార్, కేవీపీఎస్ రాష్ట ఉపాధ్యక్షులు బొట్ల శేఖర్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అగ్రవర్ణాలకు వ్యతిరేకంగా దిష్టిబొమ్మను దహనం చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా లోని కుమ్మెర గ్రామంలో రజకులపై దాడిచేసి, పసిపాపను హత్య చేసిన అగ్రకులాల పెత్తందారుల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమానికి కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు తూటి దేవదానం అధ్యక్షత వహించగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు, జిల్లా గౌరవ అధ్యక్షులు నర్సింహులు, కౌన్సిలర్ రజిత, రాజు, పాల్గొన్నారు.

## బుకింగ్ ఐడితో రైతులు యూరియా పొందాలి

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** మహాదేవపూర్ పలిమెల మండలాల రైతులు వేర్వేరు బుకింగ్ ఐడిలతో యూరియా బస్తాలు పొందాలని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈఓ కుమ్మరి రాజబాపు సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఇబ్బందులు లేకుండా రైతులకు యూరియా బస్తాలు అందించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక యాప్ తెచ్చిందని ఇందులో భాగంగా యాప్‌లో బుకింగ్ చేసుకున్న రైతులు తమ మండలానికి సంబంధించిన ఐడిని ఉపయోగించి యూరియా పొందాలని తెలిపారు.మహాదేవపూర్ మండల రైతులకు పిఏసిస్ 339177 మహాదేవపూర్ఐడి ద్వారా ,పలిమెల రైతులు పిఏసిఎస్ 1643552 మహాదేవపూర్ ఐడి నమోదు చేసి యూరియా బస్తాలు పొందాలని సూచించారు.రైతులు ఐడిలను గమనించి నమోదు చేయాలని తెలిపారు.

## ప్రభుత్వ భూమి కబ్జా

**ప్రజాపక్షం/వేలేరు:** వేలేరు మండలకేంద్రంశివారులోని ప్రభుత్వ భూమిని అదేగ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు అక్రమంగా పట్టా చేసుకొని అక్రమ నిర్మాణాలు చేస్తున్నారనే చర్చ గ్రామంలో బాహాటంగానే చర్చజరుగుతోంది.గతంలో ఆప్రాంతం ప్రభుత్వ భూమి అని ఇక్కడ ప్రభుత్వ ఆస్తుల నిర్మాణం చేపడుతామని గ్రామానికి తాగునీటికోసం నల్లాల బావి తవ్వించి పైపులైన్ ద్వారా గ్రామానికి తాగు నీరు సరఫరా చేస్తున్నారు. ఇదేక్రమంలో ఇందుకు సంబందించిన భూమి గ్రామకంఠంలో ఉందా లేక పట్టా భూమినా అనే ఆరోపణలు ఉన్నాయి. ఇకనైనా రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూమి ఎక్కడ ఉందో తేల్చి నిజనిర్ధారణ చేయాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులది కాబట్టి వెంటనే సంబందిత ప్రభుత్వ భూమిని చూపించవలసిందిగా గ్రామప్రజలు కోరుతున్నారు.

## బ్యాంకుల పట్ల అవగాహనా కలిగి ఉండాలి

**ప్రజాపక్షం/వెంకటాపూర్:** బ్యాంకుల పట్ల ఆర్థిక విషయాల పట్ల అవగాహన కలిగి ఉండాలి అని ఇంచెర్ల ఎస్ బి ఐ జనరల్ మేనేజర్ విజయ్ తెలిపారు. సోమవారం వెంకటాపూర్ మండలం లక్ష్మీపురంలో ఉపాధి కూలీలు పనిచేస్తుండగా బ్యాంకుల పట్ల అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమంలో మేనేజర్ విజయ్ కౌన్సిలర్ మహేష్ మాట్లాడుతూ బ్యాంక్ అకౌంట్ యొక్క ఉపయోగాలు సైబర్ క్రైమ్స్, సైబర్ క్రైమ్ 1930 నేరగాళ్ల పట్ల అప్రవంతంగా ఉండాలని పొదుపు యొక్క ఉపయోగాలు ఇన్సూరెన్స్ పిఎంఎస్‌బివై, పిఎంజెజెబివై పాలసీ ఉపయోగాలు ఏటీఎం పట్ల అవగాహన సుకన్యా సమృద్ధి యోజన అటల్ పెన్షన్ యోజన గురించి అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమం సర్పంచ్ సరిత రమేష్, సి ఎఫ్ ఎల్ ములుగు కౌన్సిలర్స్ మహేష్, రమేష్ , రాజ్ కుమార్, పాల్గొన్నారు.

## వర్ధన్నపేట అభివృద్ధికి కలిసి పని చేస్తాం

**ఐనవోలు/ప్రజాపక్షం:** వర్ధన్నపేట మున్సిపాలిటీ 6వ వార్డు నూతన కౌన్సిలర్‌గా ఎన్నికైన మాలోత్ దేవేందర్, తమ వార్డుతో పాటు మున్సిపాలిటీ అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ క్రమంలో భాగంగా ఆయన, మాజీ టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావును హనుమకొండ జిల్లా, ఐనవోలు మండలంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ దేవేందర్, రవీందర్ రావును శాలువాతో ఘనంగా సన్మానించి, వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో జెత్య నాయక్, వెంకన్న, చందులాల్, రవి, రాజేందర్, నాయకులు, పాల్గొన్నారు.

## రోడ్డు పనులు చేపట్టాలని కలెక్టర్‌కు వినతి



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** గత రెండున్నర సంవత్సరాల నుండి రోడ్డుపై కంకర పోసి వదిలేసారని రోడ్డు పనులు చేపట్టి రోడ్డుకు మోక్షాన్ని కల్పించాలని గ్రామస్తులు ప్రజావాణిలో కలెక్టర్కు వినతిపత్రం సమర్పించారు. నిజాంపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో దరఖాస్తులు అందజేసి మాట్లాడారు. చల్మెడ కమాన్ నుండి నందగోకుల్ గ్రామం వరకు సు మారు 7 కిలోమీటర్ల రోడ్డు పూర్తిగా కంకర పోసి వదిలేయడంతో ఇరు గ్రామాల ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బంది పడాల్సి వస్తుందని వాపోయారు. ఈ సమస్యపై కలెక్టర్ కు దరఖాస్తును అందివ్వడం జరిగిందన్నారు. మ్యాదరి కుమార్, అందే స్వామి, పిట్ల రమేష్, అందే మహేష్ తదితరులు ఉన్నారు.

## అక్రమ ఇసుక రవాణా



**ప్రజాపక్షం/బెజ్జంకి :** అనుమతుల పేరుతో అక్రమ ఇసుక రవాణా జోరుగా కొనసాగిస్తున్నా సంబంధిత అధికారులు మాత్రం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పభుత్వం ప్రతీష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాకై సంబంధిత అధికారుల వద్ద నుండి ఇసుక రవాణా దారులు అనుమతులు పోంది అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతూ అందినకాడికి దండుకుంటున్నారని ఇలాగే కొనసాగితే భూగర్భ జలాలు అడుగంటి పోయే పరిస్థితి నెలకొంటుందని రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమ ఇసుకను రవాణాను అరికట్టేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సమావేశం



**ప్రజాపక్షం/వెల్దుర్తి :** మెదక్ జిల్లా వెల్దుర్తి రైతువేదికలో వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో ఆత్మ (వ్యవసాయ సాంకేతిక యాజమాన్య) సౌజన్యంతో రైతులకు ప్రకృతి వ్యవసాయం మరియు వరి పంట సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. జీవన ఎరువుల వాడకానికి సంబంధించిన సలహాలు సూచనలు తెలియజేస్తూ అధిక మొత్తంలో రసాయన ఎరువులు వాడటం వలన కలిగే నష్టాలను రైతులకు వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు, పాల్గొన్నారు.

# 'రక్తదానం ప్రాణదానం'తో సమానం

### ప్రిన్సిపాల్ డాక్టర్ విపి రాజు




**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ :** రక్తదానం చేయడం ప్రాణ దానంతో సమానమని,ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని ఇందూర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విపి రాజు అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఇందూర్ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం శ్రీ పివి నరసింహ్మా రావు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్,ఇందూర్ ఎన్ఎస్ఎస్ సంయుక్తంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్బంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విపి రాజు మాట్లాడుతూ ఆపద సమయంలో రక్తదానం చేయడం ద్వారా ప్రాణాలను కాపాడవచ్చని,రక్తదానం చేయడంతో శరీరంలో కొత్త రక్తం ఉత్పత్తి జరిగి శారీరకంగా,మానసికంగా మరింత ఉత్తేజంగా తయారవుతారన్నారు. రక్తదాన శిబిరంలో మొత్తం 29 యూనిట్ల రక్తం సేకరించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఓ బొడ్డు రఘు,ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రాంచంద్రం, డాక్టర్ ఎన్వి సుధాకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారికి భూములు ఇవ్వం

### తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన రైతులు



**ప్రజాపక్షం/రామాయంపేట :** జాతీయ రహదారి నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులు తమకు పరిహారం సరిపోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తూ తమ భూములను ఇవ్వడానికి సిద్దంగా లేమని తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. సోమవారం రైతులు తహశీల్దార్ కార్యాలయానికి చేరుకొని తమ సమస్యను విన్నవించారు. సంగారెడ్డి నుండి ఎల్కతుర్తి వరకు నిర్మాణం చేస్తున్న జాతీయ రహదారి 765డిజి విస్తరణలో భూములన్ని పట్టణ పరిదిలో ఉన్నాయని ఇట్టి భూములను వ్యవసాయ భూములుగా కాకుండా వ్యవసాయేతర భూములుగా పరిగణించి మార్కెట్ రేట్ ప్రకారం ధర నిర్ణయించి నష్టపరిహారం చెల్లించాలని కోరారు. భూములు కోల్పోతున్న రైతులకు గజానికి 30వేల చొప్పున చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అందిస్తున్న నష్టపరిహారంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని తమ డిమాండ్లను నెరవేర్చకపోతే భూములను ఇవ్వడానికి సిద్దంగాలేమని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ గజవాడ నాగరాజుతో పాటు రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు స్వయంప్రతిపత్తి హోదా



**ప్రజాపక్షం/ మెదక్ :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మెదక్‌కు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజిసి) స్వయంప్రతిపత్తి హోదాను మంజూరు చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ హుస్సేన్ తెలిపారు. కళాశాల సమర్పించిన ప్రతిపాదనను పరిశీలించిన యుజిసిస్టాండింగ్ కమిటీ సిఫార్సుల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో ప్రిన్సిపల్, అధ్యాపక బృందం, విద్యార్థినీ, విద్యార్థులు, సిబ్బంది సంబరాలు జరుపుకున్నారు. యుజిసి 30 జనవరి 2026 న జరిగిన సమావేశంలో ఈ నిర్ణయాన్ని ఆమోదించి, 2026–27 విద్యాసంవత్సరం నుండి 2030–31 వరకు ఐదు సంవత్సరాల పాటు స్వయంప్రతిపత్తి హోదా కల్పించినట్లు ప్రిన్సిపల్ వివరించారు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నుండి సోమవారం కళాశాలకు అధికారిక సమాచారం అందినట్లు ఆయన తెలిపారు. ఈ హోదా ద్వారా కళాశాలకు విద్యా ప్రణాళికలు రూపొందించుకోవడం, పాఠ్యాంశాల్లో నూతన మార్పులు చేయడం, నైపుణ్యాధారిత కోర్సులను ప్రవేశపెట్టడం జరుగుతుందన్నారు. పరీక్షా విధానాల్లో సంస్కరణలు చేపట్టడం వంటి అనేక విద్యా స్వేచ్ఛలు లభిస్తాయని చెప్పారు. స్వయంప్రతిపత్తి హోదా కళాశాల విద్యా ప్రమాణాల మెరుగుదలకు, విద్యార్థుల ఉపాధి అవకాశాల పెంపుకు, పరిశోధనాభివృద్ధికి దోహదపడుతుందని ప్రిన్సిపల్ పేర్కొన్నారు. ఈ విజయానికి సహకరించిన ఉన్నత వి ద్యా శాఖ అధికారులు, ఉస్మానియా విశ్వవిద్యాలయం అధికారులు, అధ్యాపక బృందం, సిబ్బంది, పూర్వ విద్యార్థులకు, విద్యార్థులకు ప్రిన్సిపల్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# వన్ హెల్త్ పైలెట్ ప్రాజెక్టు అమలుకు సంగారెడ్డి జిల్లా ఎంపిక



**ప్రజాపక్షం /సంగారెడ్డి :** భారత ప్రభుత్వ ఆరోగ్య శాఖ ఆద్వర్యంలో నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ ( ఎన్‌సిడిసి), యునైటెడ్ నేషనల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం( యుఎన్‌డిపి) సంయుక్తంగా వన్ హెల్త్ పైలెట్ ప్రాజెక్టు పీల్డ్ అసెస్‌మెంట్‌లో భాగంగా సోమవారం సంగారెడ్డి జిల్లాను సందర్శించారు. ఈ సందర్భంగా ఉదయం ఎన్‌సిడిసి బృందం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎం. వసంత్‌రావు, ఎపిడెమియాలిజిస్ట్ యుఎన్‌డిపి ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను మర్యాదపూర్వకంగా కలిసి వన్ హెల్త్ పైలెట్ ప్రాజెక్టు లక్ష్యాలను, అమలు విధానం, ఆయా శాఖల సమన్వయంపై చర్చించారు. సంగారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శించి సూపరింటెండెంట్ ప్రొపెసర్‌లతో సమావేశమై జంతువుల నుండి మనుషులకు సంక్రమించే వ్యాధుల నిర్ధారణ, నివారణ చర్యలపై సమగ్రంగా చర్చించారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో వెటర్నరీ ,పశుసంవర్ధక శాఖ అటవీ వన్య ప్రాణి శాఖ, వ్యవసాయ పంచాయతీ రాజ్, మున్సిపల్, ఎస్ఇఆర్‌పి విపత్తు నిర్వహణ శాఖ కాలుష్య నియంత్రణ మండలి ఆహార భద్రత తదితర శాఖల ప్రతినిధుల ఇక్రిసాట్ ప్రతినిధులతో సంప్రదింపుల సమావేశం నిర్వహించారు. వివిధ శాఖలలో ప్రస్తుతం అమలులో ఉన్న డిజిటల్ వ్యవస్థలను అధ్యయనం చేయడం , ఆసుపత్రులు, ప్రయోగశాలల సామర్థ్యాన్ని అంచనా వేయడం వన్ హెల్త్ ప్రాజెక్టు సమర్థవంతమైన అమలుకు అవసరమైన మౌళిక వసతుల సదుపాయాలు సమన్వయ వ్యవస్థలను పరిశీలించడం ప్రధాన ఉద్దేశం అని తెలిపారు. జిల్లాలో వన్ హెల్త్ విదానాన్ని సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా జంతువుల నుండి మనుషులకు సంక్రమించే వ్యాదులను ముందస్తుగా గుర్తించి నియంత్రించడం సాధ్యమవుతుందని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డా. ఎం వసంతరావు, డిఎంహెచ్ఓ డా. అతుల్ ఆనంద్, కన్సల్టెంట్ వన్‌హెల్త్ యుఎన్‌డిపి డా.సంజీవ్‌సైని , సర్వే లెన్స్ డా వెట్రివేల్, డా సయస్ రాయ్, డాకార్డిలియా ప్రోగ్రాం ప్రోగ్రాం ఆపీసర్లు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో రైతులకు తీవ్ర నష్టం



**ప్రజాపక్షం/దుబ్బాక :** అకాల వర్షంతో చేతికొచ్చిన మొక్కజొన్న పంటలు నేల పాలైంది. చేతికి వచ్చిన పంట పొలాలు ఒక్కసారిగా అకాల వర్షం ధాటికి నేలమట్టమయ్యాయి. సోమవారం దుబ్బాక నియోజకవర్గంలోని దుబ్బాక, మిరుదొడ్డి, తొగుట మండలాల్లో కురిసిన గాలివానతో కూడిన వర్షంకు ఆయా గ్రామాల్లో మొక్కజొన్న పంట పూర్తిగా నేలకొరిగాయి. కోతకు సిద్దంగా ఉన్న మొక్కజొన్న పంట గాలి వానకు తట్టుకోలేక నేలపై వాలిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. విత్తనాల నుండి ఎరువుల వరకు భారీ ఖర్చులు పెట్టిన రైతులు, అప్పులు చేసి సాగు చేసిన పంటలు కళ్ల ముందే నాశనమవడంతో రైతులు కన్నీరు పర్యంతమయ్యారు. ఈదురు గాలులకు పెద్ద మొత్తంలో మొక్కజొన్న పంటనేలకొరిగాయి. పంట బాగా ఉండడంతో మంచి దిగుబడి వస్తుందని ఆశ పడ్డ రైతన్న ఆశలు నేలమట్టమయ్యాయి. ఆరుగాల శ్రమించి పండించిన పంటలు అకాల వర్షంతో రైతులకు భారీ నష్టాన్ని మిగిల్చింది. అధికారులు ఆయా గ్రామాల్లో పర్యటించి నష్టాన్ని అంచనా వేసి పరిహారం ప్రకటించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## కోళ్ల ఫారం తొలగించాలని గ్రామస్తుల నిరసన



**ప్రజాపక్షం/రేగోడు మెదక్ జిల్లా :** రేగోడు మండలం దోసపల్లి గ్రామ శివారులోని కోళ్ల ఫారం గేటు ముందు గ్రామస్తులు నిరసన చేశారు. కోళ్ల ఫారం వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. గ్రామంలో మురికి దుర్వాసన కంపు భరించలేక, వర్షాకాలంలో అయితే ఎక్కడ చూసినా ఈగలే ఉంటాయని గ్రామంలో ఎలాంటి వేడుక చేసుకోవాలటే ఇబ్బందికరంగా ఉందని, దీనివల్ల గ్రామంలో వాంతులు, విరేచనాలు జరుగుతున్నాయని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు దృష్టికి ఎన్ని సార్లు తీసుకువెళ్లినా ఫలితం లేకపోయిందని, దోసపల్లి సర్పంచ్ అమర సింహారెడ్డి అన్నారు వర్షాకాలం వస్తే చాలు ఎక్కడ చూసిన ఈగలే మురికి కంపు వస్తుందోని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కోళ్ల ఫారం తొలగించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## జగన్ సిఎం కావాలంటూ పూజలు



**ప్రజాపక్షం/పావన్నపేట :** ఎపిలో వైఎస్ఆర్‌సిపి అధినేత రెండో సారి సిఎం కావాలని కోరుతూ వంద దేవాలయాల్లో పూజలు చేస్తున్నట్లు జనగాం జిల్లా బచ్చన్నపేట మండలం లింగంపల్లి నివాసి బొడ్డు ప్రవీణ్ సోమవారం ఏడుపాయల ఆలయంలో పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జగన్ మొదటి సారి సిఎం అయినప్పుడు ఆంధ్రప్రదేశ్ ను ప్రగతి పథంలో పయనింపజేశాడని అన్నారు. వివిధ రకాల పథకాల ద్వారా అన్ని వర్గాలకు సముచిత ప్రాధాన్యం ఇచ్చాడని చెప్పారు. ముఖ్యంగా విద్యకు, మహిళలకు, ఎస్సి, ఎస్టి వర్గాలకు పెద్ద పీఠవేశాడని అన్నారు. వివిధ రాజకీయ పార్టీలు ఏకమై, వైఎస్ఆర్‌సిపిని లక్ష్యంగా చేసుకున్నారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో జగన్ రెండో సారి సిఎం కావాలని కోరుతూ వంద దేవాలయాల్లో పూజలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ క్రమంలో తెలంగాణలో ప్రసిద్ధి చెందిన ఏడుపాయల వన దుర్గాభవాని మాతకు అర్చన చేశామని అన్నారు.

# నూతన బస్సులు ప్రారంభించిన డిఎం



**ప్రజాపక్షం / హుస్నాబాద్:** హుస్నాబాద్ డిపో నుండి మూడు నూతన బస్సులను డిపో మేనేజర్, మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మి కొంరయ్య, వైస్ చైర్‌పర్సన్ చిత్తారి పద్మరవిందర్ జండా ఊపి ప్రారభించారు. సోమవారం హుస్నాబాద్ డిపో నుండి ఆదిలాబాద్, బాసర. భద్రాచలం, వెళ్లేందుకు ఎక్స్‌ప్రెస్ బస్సులకు మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ సహకారంతో నూతన బస్సు సర్వీసులను ప్రారంభించినట్లు డిఎం వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ బస్సులు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం వెళల్లో నడుస్తాయని ప్రయాణికులు ఈ సౌకర్యంను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ నూతన పాలక వర్గం పాల్గొన్నారు.

# మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి జైలుశిక్ష



**ప్రజాపక్షం/సిద్ధిపేట అర్బన్ :** మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి కోర్టు 5రోజుల జైలు శిక్ష విధించినట్లు సిద్దిపేట త్రీటౌన్ ఇన్స్‌పెక్టర్ లక్ష్మి బాబు తెలిపారు. సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల గ్రామానికి చెందిన పిల్లిట్ల కమలాకర్(30) తండ్రి ధనుంజయ మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడినాడు. పోలీసులు కేసు నమోదు చేసి సోమవారం న్యాయస్థానంలో హాజరుపరచారు. కోర్టు అతనికి 5 రోజుల సాధారణ జైలు శిక్ష విధించగా సిద్దిపేట జైలుకు తరలించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సిఐ లక్ష్మి బాబు మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడపడం వలన ప్రాణపాయం సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, ప్రజలు ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడిపిన వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు.

# విద్యుత్ తీగలు తొలగించండి సారూ..



**ప్రజాపక్షం/రేగోడు :** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ముందు ఈసుపురం సంగారెడ్డి గత సంవత్సరం ఇంటిని ర్మాణం చేస్తున్న సమయంలో విద్యుత్ తీ గలు తన ఇంటిపై ఉండడం వలన ఇల్లు నిర్మించడం మధ్యలో ఆగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు విద్యుత్ వైర్లవల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఉన్నతాధికారులు స్పందించి విద్యుత్ తీగలును తొలగించాలని ఆయన కోరారు

# బీడీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతి



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** ఠాకూర్ చౌదేకర్ బీడీ కంపెనీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సిద్ధిపేట ఎసిఎల్‌కు తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం అందజేశారు. గత పది నెలల నుండి ఠాగూర్ చౌదేకర్ బీడీ కంపెనీ సిద్ధిపేట, మెదక్, కరీంనగర్, కామారెడ్డి, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్లలోగల సెంటర్ 20వేల మందికి కూలీల డబ్బులు ఇవ్వకుండా కాలయాపన చేస్తూ రేపు, మాపు అని కార్మికులను మభ్య పెడుతున్నారు. బీడీ కార్మికులకు రావాల్సిన కూలీ డ బ్బులు వెంటనే చెల్లించాలని యజమానాన్ని తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. లేనిచో అన్ని జిల్లాల్లోని బీడీ సెంటర్ల ముందు లేబర్ కమిషనర్ కార్యాలయం ముందు ధర్నాలు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, ఇట్టి విషయం పరిష్కారం కోసం తెలంగాణ రాష్ట్ర లేబర్ కమిషనర్ కార్యాలయం మా యొక్క సంఘం తరపున వినతిపత్రం సమర్పించడం జరిగిందని తెలిపారు. ఈ సమస్య పరిష్కారం కాకపోతే తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రివర్యులు గౌరవ శ్రీ గండ్ర వినోద్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి అయ్యవారి లక్ష్మణ్, మెదక్ జిల్లా అధ్యక్షులు కిష్టాపురం లక్ష్మణ్, సీనియర్ నాయకులు అనుముల గంగాధర్, ఎఐటియుసి మెదక్ జిల్లా అధ్యక్షులు దొంతి కేశవులు, సంపత్, అందే అశోక్,ఆది రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కోతులు, కుక్కల బెడదపై ప్రజల్లో ఆందోళన

## నూతన పాలకవర్గం కోతులు, కుక్కల బెడద నివారించేనా?

## నివారణ చర్యలు తీసుకోవాలని డిమాండ్





**ప్రజాపక్షం మెదక్ :** మెదక్ జిల్లాలో ఉన్న నాలుగు మున్సిపల్ పట్టణాల్లో కోతులు, వీధి కుక్కల బెడద రోజురోజుకు పెరగడంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. కోతులు గుంపులు గుంపులుగా చేరి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ దాడి చేసి గాయపరుస్తున్నాయి. మరో వైపు వీధి కుక్కలు గుంపులుగా తిరుగుతూ పాదచారలపై మొరగడం, కొన్నిసార్లు కరిచే ఘటనలు జరగడంతో ప్రజల్లో భయం నెలకొంది. దింతో తాజాగా మున్సిపాలిటీల్లో ఏర్పడిన నూతన పాలకవర్గాలపై ప్రజల్లో ఆశలు చిగురించాయి. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చైర్మన్లు, కౌన్సిలర్లు కోతులు, కుక్కల బెడద నివారణకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు. జిల్లాలోని మెదక్,రామయంపేట్, నర్సాపూర్, తూప్రాన్ మున్సిపాలిటీల్లో కోతులు, కుక్కలు, పందుల బెడద తీవ్రంగా ఉంది. ముఖ్యంగా నివాస ప్రాంతాలు, పాఠశాలల పరిసరాల్లో కోతుల దాడులు, రాత్రివేళల్లో కుక్కల గుంపుల సంచారం ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయడం వల్ల కోతులు, కుక్కలు ఎక్కువగా ఆకర్షితులవుతున్నాయని పలువురు అంటున్నారు. ముఖ్యంగా పాఠశాలలు, ఆసుపత్రులు, మార్కెట్ ప్రాంతాల వద్ద ఈ సమస్య తీవ్రంగా ఉంది. ఇళ్ల పైకప్పుల పైకి ఎక్కి ఆహారం తీసుకెళ్లడం, చిన్నారుల పై,వృద్దులపై దాడులు చేయడం వంటి ఘటనలు తరచూ జరుగుతున్నాయి. మెదక్ పట్టణంలోని 26 వ వార్డు శాంతి నాగర్‌లో మహిళ కు కుక్క కరవడం తో తీవ్ర గాయలపాలైంది. మరో వైపు వీధి కుక్కలు రాత్రివేళల్లో గుంపులుగా తిరుగుతూ వాహనదారులకు, పాదచారులకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి. జిల్లాలో ప్రతి రోజు ఏదో ఒక చోట కుక్కల, కోతుల బారిన పడి అనేక మంది గాయపడి ఆసుపత్రులపాలవుతున్నారు. ఈ సమస్యలపై మున్సిపల్ అధికారులను పలుమార్లు అప్రమత్తం చేసినప్పటికీ శాశ్వత పరిష్కారం కనిపించలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే కొత్తగా బాధ్యతలు స్వీకరించిన పాలకవర్గం ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కోతుల నియంత్రణ కోసం అటవీ శాఖతో సమన్వయం, వీధి కుక్కలకు స్టెరిలైజేషన్ కార్యక్రమాలు చేపట్టి మూగ జీవాలను కట్టడి చేయాల్సిన బాధ్యత నాయకులది, ప్రభుత్వానిదే. ప్రజలు మాత్రం తాత్కాలిక చర్యలు కాకుండా దీర్ఘాలిక ప్రణాళికతో ముందుకు రావాలని కోరుతున్నారు. కొత్త పాలకవర్గం ఈ సమస్యను ప్రాధాన్యంగా తీసుకుని సమగ్ర కార్యాచరణ అమలు చేస్తుందా లేదా అన్నది వేచి చూడాల్సిందే.

# వరిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన



**ప్రజాపక్షం/కొల్చారం :** సోమవారం రంగంపేట రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆత్మ (వ్యవసాయ సాంకేతిక యాజమాన్య) సౌజన్యంతో రైతులకు ప్రకృతి వ్యవసాయం ప్రస్తుతం వరి పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త రాహుల్ విశ్వకర్మ గారు మాట్లాడుతూ పంటలలో పాటించాల్సిన యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు. నేలలో సేంద్రియ కర్బనం ప్రాముఖ్యత గురించి దానిని ఎలా పెంచుకోవాలో వివరించారు. రైతులకు వ్యవసాయంలో వస్తున్నటువంటి నూతన సాంకేతిక అంశాలు, యూరియా వాడకం తగ్గించడం, మోతాదుకు మించి రసాయన ఎరువుల వాడకం వల్ల కలిగే నష్టాల గూర్చి, భూగర్భ జలాల పరిరక్షణ కోసం సాగు నీటి వినియోగం పై అవగాహన, పంటల మార్పిడి వంటి అంశాల గూర్చి విస్తృతంగా రైతులకు అవగాహన కల్పించారు. మండల వ్యవసాధికారి మాట్లాడుతూ, సబ్సిడీలో వ్యవసాయ యంత్ర పరికరాలు అందుబాటులో ఉన్నాయని కావలసినవారు వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించగలరని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌడిపల్లి డివిజన్ అసిస్టెంట్ డైరెక్టర్ అఫ్ అగ్రికల్చర్ పుణ్యవతి, మండల వ్యవసాయ అధికారి శ్వేత, ఎఇఒలు రోజా, అంబికా, రైతులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ రామాయంపేటకు అవార్డుల పంట

**ప్రజాపక్షం/రామాయంపేట :** ప్రజలకు సేవలందించడంలో చేసిన కృషికి రామాయంపేట లయన్స్ క్లబ్‌కు అవార్డులు పంటలు పండాయి. సేవయే పరమవాదిగా రామాయంపేటలో స్థాపించబడి గత 36 సంవత్సరాలుగా అర్హులైన వారికి తమదైన శైలిలో సేవలు అందిస్తువస్తుంది. శనివారం సికింద్రాబాద్‌లోని లయన్స్ భవన్‌లో జరిగిన ఎంపవర్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ఎక్సలెంట్ రక్తదాన శిబిరాల నిర్వహణ, పర్యావరణ పరిరక్షణకు చెట్లను నాటడం, ఆరోగ్య శిబిరం నిర్వహణ ఉచిత మధుమేహ వ్యాధి నిర్మూలనకు కృషి, ఉత్తమ పత్రికా సంబంధాలకు ఐదు ఉత్తమ అవార్డులను 2024–2025 సంవత్సరానికి లయన్స్ జిల్లా 320డి చేతుల మీదుగా క్లబ్ కార్యదర్శి లక్ష్మ ణ్‌యాదవ్, జిల్లా కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డికి ప్రదానం చేశారు. ఈకార్యక్రమంలో అమర్‌నాథ్‌రావు, విజయ లక్ష్మీ , నరసింహారాజు, ప్రకాష్‌రావు, శ్యాంకుమార్, సూర్యరాజ్, ఓబుల్‌రెడ్డి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేతకు మైనంపల్లి హన్మంతరావు పరామర్శ



**ప్రజాపక్షం/రామాయంపేట:** మెదక్ జిల్లా ముదిరాజ్ సంఘం అద్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పుట్టి రాజు, పుట్టి అక్షయ్‌ల తల్లి సావిత్రమ్మ గారి దశదినకర్మ సందర్భంగా మైనంపల్లి హన్మంతరావు సోమవారం పరమార్శించి వారి కుటుంబానికి దైర్యం చెప్పారు. పుట్టి సావిత్రమ్మ ఇటీవల గుండెపోటుతో మృతిచెందిన విషయం తెలిసిందే. ఆయన వెంట మహిపాల్‌రెడ్డి, కౌన్సిలర్ గజవాడ నాగరాజు, దేవుని రంజిత్, నాయకులు పోచమ్మల గణేష్, దేమె యాదగిరి, జాన్సిలింగాపూర్ సర్పంచు మానెగల్ల రామకిష్టయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# వెల్దుర్తి అంగన్వాడి కేంద్రాల్లో బేబీ జన్మదినోత్సవ వేడుకలు




**ప్రజాపక్షం/వెల్దుర్తి :** దేశ ప్రధానమంత్రి మోదీ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన బేటీ బచావో బేటి పడావో అనే నినాదం లో భాగంగా ఐసిడిఎస్ రామయంపేట్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ మాధవి అధ్యక్షతన మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రాల్లో సోమవారం బేబీ జన్మదినోత్సవ వేడుకలను అంగన్వాడి టీచర్లు నిర్వహించారు ఈ సందర్భంగా సూపర్వైజర్ మాధవి మాట్లాడుతూ, గర్భంలోనే ఆడపిల్ల అని తెలిసిన వెంటనే భ్రూణ హత్యలు చేవద్దని ప్రధానమంత్రి మోదీ సంకల్పంతో పుట్టిన పిల్లలకు ఆడంబరంగా జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఆడపిల్ల పుట్టిందని తల్లిదండ్రులకు బెంగ పడకుండా అంగన్వాడి కేంద్రాల్లో ఇలాంటి సంబరాలు జరుపుతుంటే మరికొంతమంది సంతోషంతో ఆడపిల్లలకు జన్మనివ్వడానికి సంతోషిస్తారని అన్నారు. ఇకమీదట ప్రతి అంగన్వాడి కేంద్రాల్లో ప్రతి ఆడబిడ్డకు జన్మదిన మహోత్సవాలను నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు దేవలత సావిత్రి గౌసియా లక్ష్మి దుర్గ నాగమణి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు అంగన్వాడి చిన్నారుల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు తీర్చడమే లక్ష్యం

**ప్రజాపక్షం/పాపన్నపేట :** ప్రజల సమస్యలను తీర్చడమే లక్ష్యమని బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ అన్నారు. మండల పరిధిలోని కొత్తపల్లిలో ఎడవ వార్డులో త్రాగు నీటి సమస్య ఉందని తమ దృష్టికి కాలనీవాసులు తేవడంతో బోరు బావిలో సింగల్ ఫేజ్ నూతన మోటర్ ను బిగించారు. దీనితో కాలనీవాసుల నీటి సమస్య తీరింది అన్నారు. ఈ కార్యక్రమంలో బైండ్ల ముత్యం కుమార్, సత్యనారాయణ, రాజు, రాము, కృష్ణ, అంతయ్య తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలతో నష్టంపై విద్యార్థులకు అవగాహన

**ప్రజాపక్షం/కౌడిపల్లి :** జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ బాలుర ఆశ్రమ పాఠశాలలో సోమవారం రోజున మత్తు పదార్థాల వినియోగంతో వచ్చే నష్టాలపై ఆరు, ఏడవ తరగతి విద్యార్థులకు అవగాహన కల్పించారు. సైకియాట్రిస్ట్ దుర్గ మాట్లాడుతూ మత్తు పదార్థాలకు బానిసై ఎంతో మంది విద్యార్థులు వారి జీవితాలను కోల్పోవడం జరుగుతుందని తెలిపారు. మత్తు పదార్థాల వినియోగంపై వచ్చే నష్టాలు విద్యార్థులకు కులం కుశంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సురేష్, హెచ్‌డబ్ల్యుఓ జయరాజు, ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు ఉన్నారు.

## గూడూరు మండలంలో బిఆర్ఎస్‌కి భారీ షాక్

### కాంగ్రెస్‌లో కోడి రవి యాదమ్

**ప్రజాపక్షం/గూడూరు:** మండల రాజకీయాల్లో అనుహ్య మార్పు చోటుచేసుకుంది గూడూరు మండలంలో బిఆర్ఎస్ పార్టీకి గట్టి ఎదురు దెబ్బ తగిలింది. లక్ష్మీ పురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యాక్షులు కోడి రవి యాదమ్ ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మహబూబాబాద్ శాసన సభ్యులు డాక్టర్ మురళినాయక్ సమక్షంలో రవి యాదమ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిట్టె వెంకన్న అక్షీ్మ పురం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు వాంకుడోత్ నవీన్ ఆధ్వర్యంలో చేరారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకలు పాల్గోన్నారు.

## వార్డు సభ్యులకు ట్రైనింగ్ క్లాసులు..

**ప్రజాపక్షం/నర్సింహులపేట:**నర్సింహులపేట మండలంలో ఇటీవల ఎన్నికైనా అన్ని గ్రామ పంచాయితీల వార్డు సభ్యులకు సోమవారం రెండవ బ్యాచ్‌ట్రైనింగ్ క్లాసులు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడివో రాధిక,ఎంపీవో కిన్నెర యాకయ్య మాట్లాడుతూ.. గ్రామ పంచాయితీ విధులు,బాధ్యతలపై పూర్తి స్థాయి అవగాహన కలిగి ఉండాలని ఈ నెల 23 నుండి మార్చి 02 వరకు ట్రైనింగ్ క్లాసులు జరుగుతాయని వార్డు సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.అలాగే గ్రామ పంచాయితీ పాలన పరమైనా విషయాల పట్ల వార్డు సభ్యులకు పూర్తి స్థాయి పరిజ్ఞాణం అవసరమని పేర్కొన్నారు.

## పట్టణ విద్యుత్ అభివృద్ధి పనులలో ముందడుగు



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** స్టేషన్‌ఘనపూర్ మున్సిపల్ పట్టణ పరిధిలో 17వ వార్డులో విద్యుత్ సరఫరాలోని లోఓల్టేజ్ సమస్య శాశ్వత పరిష్కారం కోసం ప్రజా ప్రతినిధుల సమక్షంలో అదనపు విద్యుత్ నియంత్రికను ఘనపూర్ ఆపరేషన్ ఏఈ పగిడిముంతల శంకర్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవిలో నిరంతరం సరఫరా అందించే కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 17వ వార్డులో 25కేవీఏ సామర్థ్యం గల అదనపు విద్యుత్ నియంత్రిక ఏర్పాటు చేశామని, ఈ వార్డులో సరఫరాలో లో ఓల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం దొరికిందన్నారు.వినియోగదారులు విద్యుత్ బిల్లులు బకాయిలు లేకుండా సక్రమంగా చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక లైన్మెన్ శ్రీధర్, కౌన్సిలర్ స్వరూప రాజయ్య, నాగరాజు, పరుశరాములు, కొమురయ్య, హరిత, రాజమణి, అసిస్టెంట్ లైన్మెన్ నాగరాజు, గుత్తేదారు అమరేందర్, అశోక్, పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలి

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**ప్రజాపక్ష/మెదక్ :** ఈ నెల 25 నుంచే జరగబోయే ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ నుంచి టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 25వ తేదీ ఉదయం 9 నుంచి మధ్యనం 12 గంటల వరకు జరిగే ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరగాలని, ఇంటర్ మొదటి సంవత్సరం లో 6309, రెండవ సంవత్సరం 6025 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారన్నారు. జిల్లా వ్యాప్తంగా 28 కేంద్రాల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి ఇంటర్ బోర్డు నుంచి పర్యవేక్షణ జరుగుతుందన్నారు. ఏలాంటి పేపర్ లీకేజీ లేకుండా, విద్యార్థులు కింద కూర్చొని పరీక్షలు రాయకుండా, మాల్ ప్రాక్టీస్కు అవకాశం లేకుండా, పరీక్ష అనంతరం పరీక్ష పేపర్లను పోలీస్ ఎస్కార్ట్ వాహనంతో జాగ్రత్తగా పోస్టల్ డిపార్ట్మెంట్‌కు తరలించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల హాల్ టికెట్ల మీద క్యూఆర్ కోడ్ ఉపయోడించుకుని పరీక్షా కేంద్రాల అడ్రస్ ను సానాయాసంగా తెలుసుకోవచ్చు అన్నారు. పరీక్షా కేంద్రాల్లో ప్రతి హాలులో త్రాగునీరు, విద్యుత్ సరఫరా, గోడ గడియారం తప్పనిసరిగా ఉంగాలన్నారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ నగేష ఇంటర్ విద్యాధికారి మాధవి సిబ్బంది ఉన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

### కలెక్టర్ పి. ప్రావీణ్య



**ప్రజాపక్షం/సంగారెడి:**ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్మహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాదాన్యత ఇచ్చి అందిన పిర్యాదలను త్వరిత గతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.పావీణ్య అధికారులను ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికల కారణంగా తాత్కాలికంగా నిలిపివేసి ప్రజావాణి కార్యకర్రం సోమవారం నుండి యాథావిదిగా పునః ప్రారంభమై జిల్లా కలెక్టరేట్ లోని గ్రివెన్స్ హాల్లో నిర్వహించడింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాదురి, డిప్యూటీ కలెక్టర్ ఉమా హారతి ,జడ్పీ సీఈవో జానకిరెడ్డి, ఆర్డిలు ,రాజేందర్ దేవుజా తదితరులతో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి పిర్యాదులను స్వీకరించారు. ప్రజావాణిలో మొత్తం 38 వినతులు అందగా వాటిని సంబందిత శాఖల అధికారులకు పంపించి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. పిర్యాదులు పరిష్కారంలో ఏలాంటి జాప్యం, లేకుండా ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ ప్రజావాణిలో విద్య ,వైద్య రెవెన్యూ, మహిళా శిశు, దివ్యాంగుల సంక్షేమం ,గృహ నిర్మాణ, డిఆర్‌డిఓ ,డీటీఓ, నీటిపారుదల సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ,బిసి సంక్షేమం ,పంచాయతీ రాజ్, మున్సిపల్ తదితర శాఖలకు సంబందించిన పిర్యాదులు అందాయి. ఈకార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు ,మున్సిపల్ కమీషనర్లు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణాభివృద్ధికి కృషి చేస్తాం... మున్సిపల్ చైర్మన్ లావణ్య



**ప్రజాపక్షం/రామాయంపేట:**పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని రామాయంపేట మున్సిపల్ చైర్మెన్ గజవాడ లావణ్య నాగరాజు అన్నారు. ఆదివారం పట్టణంలోని పలు వార్డుల్లో నూతన పాలకవర్గానికి సన్మాన కార్యక్రమం చేపట్టారు. అందులో బాగంగా 3వ వార్డులో ఏడీదుల ఎల్లమ్మ దేవాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు,బస్తీవాసులు పాలకవర్గానికి సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈసందర్బంగా చైర్మెన్, వైస్ చైర్మెన్, కౌన్సిలర్లు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ తమ గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి చైర్మెన్ కృతజ్ఞతలు తెలిపారు. తాము గెలుపుతో పొంగిపోకుండా అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. ఎన్నికల సమయంలోనే పార్టీలు అని ఎన్నికల తర్వాత కేవలం అభివృద్ధిపై మాత్రమే దృష్టి పెడుతామన్నారు. ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావుల సహకారంతో రామాయంపేట మున్సిపాలిటిని ఆదర్శ మున్సిపాలిటిగా తీర్చిదిద్దుతామని ప్రకటించారు. ఈకార్యక్రమంలో చైర్మెన్ గజవాడ లావణ్య నాగరాజు, వైస్ చైర్మెన్ పోచమ్మల నవనీత గణేష్, కౌన్సిలర్లు గజవాడ నాగరాజు, గుగులోతు రవి, బైరం స్వప్న కుమార్, దేవుని రంజిత్, డాకి శ్యామల స్వామితో పాటు నాయకులు బత్తుల రాజుయాదవ్, జాల్ల యాదగిరి, సాల్మన్‌రాజు, సుంకోజు దామోదర్, చింతల స్వామి, శివ, బత్తుల శ్యామయ్య, బత్తుల వంశీతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీశ్రీశ్రీ సంత్ గాడ్గే బాబా జయంతి వేడుకలు



**ప్రజాపక్షం /సంగారెడి:**శ్రీశ్రీశ్రీ సంత్ గాడ్గే బాబా జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. స్వచ్ఛ పితామహుడు, సంఘ సంస్కర్త వాగ్గేయకారుడు. శ్రీసంత్ గాడ్గె బాబా 152 జయంతి వేడుకలను సంగారెడ్డి జిల్లా కేంద్రం ఐలమ్మ చౌక్ వద్ద రజర సంఘాల సమితి ఆధ్వర్యంలో గాడ్గె బాబా చిత్ర పటానికి పూల మాల వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో టీజీవో జిల్లా అధ్యక్షులు బహుజన వారి డా.వైద్యనాథ్ పోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి, అధ్యక్షులు శ్రీదర్ మహేంద్ర రజక సంఘాల సమితి అధ్యక్షులు నామాల నగేష్ తదితరులు మాట్లాడుతూ స్వతంత్రానికి పూర్వమే దేశంలో శ్రీ సంత్ గాడ్గె బాబా పరిసరాల శుభ్రతా కోసం పేద వర్గాలకు ఆశ్రమాలు, విద్య సంస్థలు ఏర్పాటు చేసి సామాజిక సంఘ సంస్కర్తగా ప్రాఖ్యాతి చెందిన మహోనియులు శ్రీ సంత్ గాడ్గె బాబా అని ఆయన కీర్తనలు అభంగాలు, ప్రజల్లో సామాజిక విప్లవ చైతన్యం కోసం దోహదపడ్డాయని శ్రీ సంత్ గాడ్గె బాబా సేవలకు గుర్తింపు గా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆయనకి భారత రత్న ప్రకటించి సముచిత గౌరవం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోరమ్, సంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి అమిదిపురం మహేష్, కుమార్, రజక సంఘాల సమితి సంగారెడ్డి మండల అధ్యక్షులు అమిదిపురం, రాజు, నాయకులు టౌన్ ప్రెసిడెంట్ శివరాజ్ ,సాయి వర్గాల పట్లూరి నరసింహులు సంగయ్య, నారాయణ సిహెచ్ రాములు తదితరులు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ వార్డు మెంబర్లకు శిక్షణ



**ప్రజాపక్షం/కౌడిపల్లి :**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామపంచాయతీ వార్డు మెంబర్లకు శిక్షణ తరగతులను సోమవారం రోజున ఎంపీడీవో శ్రీనివాస్ మండల కేంద్రం లోని రైతు వేదికలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ, సోమవారం నుండి శుక్రవారం వరకు జరిగే శిక్షణ తరగతులకు ప్రతి ఒక్కరు హాజరు కావాలన్నారు. ఈ అవకాశాన్ని వార్డు మెంబర్ లందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. శిక్షణా తరగతుల అనంతరం వార్డ్ మెంబర్లకు సర్టిఫికెట్లు అందజేయడం జరుగుతుందని ఎంపీడీవో శ్రీనివాస తెలిపారు. ఫస్ట్ ఫేస్ లో బుజరంపేట, దేవులపల్లి, దేవుల తండా, ధర్మసాగర్ గేట్ తాండ, హరిచంద్ర తాండ, జాజితాండ, కంచనపల్లి, కన్నారం, కొత్తచెరువు తాండ, కొట్టాల కౌడిపల్లి, గ్రామపంచాయతీల వార్డు మెంబర్లకు శిక్షణ తరగతులు జరుగుతాయని తెలిపారు. కార్యక్రమంలో టిఓటిలు రాజు, కృష్ణ, ప్రవీణ్ రెడ్డి, అంజయ్య, రామారావు, వివిధ గ్రామాల నుండి వచ్చిన వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకులు ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశం



**ప్రజాపక్షం /సంగారెడ్డి :** పటాన్‌చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని లక్దారం గ్రామంలో ఎల్లమ్మ దేవాలయంలో అమ్మవారిని దర్శించుకొనిబిఆర్ఎస్ నాయకులు ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతితిగా పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డితో కలసి పటాన్‌చెరు మండల ఇంచార్జ్, మాజీ జడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్ ఇస్నాపూర్ చైర్మన్ సుమత శ్రీకాంత్ యాదవ్ కౌన్సిలర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మోట కృష్ణ, లక్దారం, బిఆర్ఎస్ నాయకులు శంకర్‌గౌడ్, రాములు గౌడ్, భారత్ మల్లేష్ శ్రీనివాస్‌గౌడ్, యాదగిరి గౌడ్, అంజిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి ,సత్తి రెడ్డి శేఖగౌడ్, బాస్కర్ రెడ్డి, రాఘవేంద్రశ్రీకాంత్ గౌడ్ , నవత గౌడ్, చింటూగౌడ్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## హరీశ్‌రావుకు బసవ డైరీ 2026 అందజేసిన విశ్వలింగాయత్ ట్రస్ట్



**ప్రజాపక్షం /సంగారెడ్డి :**తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీస్‌రావును ,సంగారెడ్డి శాసన సభ్యులు చింతా ప్రభాకర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి విశ్వ లింగాయత్ ట్రస్ట్ అధినేత శివ పాసారం శ్రీనివాస్ ముద్రిచ్చిన '' బసవ డైరీ 2026'' ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సదాశివపేట మాజీ మున్సిపల్ చైర్మన్, శివరాజ్ పాటిల్, సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ సమాజా పెద్దలు చీల మల్లన్న గౌరవ సలహాదారులు అన్ని జయప్రకాశ్‌లు హాజరైనారు.

